

AndhraEbooks.com

AndhraEbooks.com



AndhraEbooks.com


ఎడిటర్
కీర్తి కోమల
జనరల్ మేనేజర్
ధీరజ అప్పాజీ
అసోసియేట్ ఎడిటర్
శ్రీనివాస్ గాండ్ల

చీఫ్ సబ్ ఎడిటర్ : రాఘువేంద్ర రెడ్డి
రిపోర్టర్స్ :
నాగేష్ పెట్లు
మోడేకుర్తి సత్యనారాయణ (వైజాగ్)
చీఫ్ ఫొటోగ్రాఫర్ : ఆర్.కె.చౌదరి
చీఫ్ డిజైనర్ :
N.B.V.N. సీతారాములు
డిజైనర్ : D.రూప

LEADERSHIP IN READERSHIP
సినీస్టార్
సంపుటి : 8 సంచిక : 28 29 - FEBRUARY - 2012

మార్కెటింగ్ మేనేజర్ :
శ్రీనివాస్ (94408 41952)
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ :
నాగరాజు పి.
సర్క్యులేషన్ ఆఫీసర్ :
షేక్ రజాక్
పబ్లికేషన్ కన్సల్టెంట్ :
రఘురామరాజు (98493 50555)
ప్రొడక్షన్ ఇన్‌చార్జ్ : వి.కుమార స్వామి
RNI NO: APTEL/2002/8701

ఉత్తర ప్రత్యుత్తరాలకు :
మీడియా 6 (ఇండియా) ప్రై॥ లిమిటెడ్
(మధుర మీడియా సొల్యూషన్స్) ప్లాట్ నెం.53 సి, ఫస్ట్ ఫ్లోర్, రోడ్ నెం. 1, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33, ఫోన్ నెం. 040-65163331
e-mail : cinestar_magazine@yahoo.com
POSTAL REGD. LII/RNP/H-HD-1022/2009-11


# మెగాభిమానులకు వీనులవిందు చేస్తున్న 'రామ్‌చరణ్' రచ్చ టైటిల్ సాంగ్

ఈ మధ్య పెద్ద సినిమాల పాటలు రిలీజ్ కాకముందే "లీక్ సాంగ్స్ " పేరిట ఇంటర్‌నెట్‌లో దర్శనమిస్తున్నాయి. 'జల్సా, ఆర్య-2, శక్తి పాటలు రిలీజ్‌కాకముందే నెట్‌లో వచ్చి ఆ సినిమాల మీద అంచనాలను పెంచేసిన సంగతి తెలిసిందే...

ప్రస్తుతం మెగాభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్' "రచ్చ" టైటిల్ సాంగ్ నెట్‌లో దర్శన మిస్తుంది. ఆ పాట కూడా అభిమానులను ఉర్రూత లూగించే రీతిలో ఉండటంతో ఫుల్ ఆడియో ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. అయితే 'రచ్చ' ఆడియో ఈ నెల 26 న కర్నూల్‌లో అతిరథమహారథుల మధ్య జరపాలని నిశ్చయించారు. రిలీజ్‌కు ముందే మెగాభిమానుల కోసం 'రచ్చ'లోని లీక్ సాంగ్ లిరిక్‌తో సహా అందిస్తోంది మీ 'సినీస్టార్ ' ఎంజాయ్‌చేయండి.



పల్లవి -
సెలైంటు చూపులోడు
వైలెంట్ చేతలోడు
కరెంటు కండలోడు ॥పల్లవి...2॥
కడక్కు చాయ్ వీడు చిరుత...
హే ఈస్ ద మిస్టర్ తీస్‌మార్‌ఖాన్ రచ్చ..
అరె దేఖ్‌దనాద్ధన్ దకు దకు దూమ్‌దామ్ రచ్చ...
హే ఈస్ ద మిస్టర్ తీస్‌మార్‌ఖాన్ రచ్చ..
అడుగేస్తే సీడెడ్ ఆంధ్రా నైజాం రచ్చ...

చరణం -1
అరె కుర్రగాడు సూడబోతే కచ్చ
వీడు లక్షణాలు సూడబోతే లచ్చ
వీడు రెచ్చిబోతే ఖచ్చితంగా రచ్చా....
హే ఈస్ గాన్ బి ఎ మెగాస్టార్
హే ఈస్ గాన్ బి ఏ బిగ్‌స్టార్
యుగ యుగ యుగ యుగాస్టార్
పగలు రాత్రి ఎగసే బ్లాస్టర్.. బ్లాస్టర్.. బ్లాస్టర్..
॥హే ఈస్ ద మిస్టర్ తీస్‌మార్‌ఖాన్ రచ్చ..॥

చరణం -2
నేనే నా బాటేదో చూస్తా
నేనే నా పోటీకీ వస్తా
నేనే నా దిష్టంతా తీస్తా రచ్చ (4)..
నేనే నా భారాన్ని మోస్తా
నేనే నా కాలాన్ని తోస్తా
నేనే నా చరిత్ర రాస్తా రచ్చ (4)
హే చంద్రమే నాలో వుంటుంది
శిఖరమే నా కిందుంటుంది
గమ్యమే నా వెనకే వస్తుంది....

చరణం -3
ఆరె పట్టుకుంది వీడికెదో పిచ్చ
అది పిచ్చి కాదు అర్థమైతే రచ్చ
ఈడి పట్టుదల రాజుకుంటే రచ్చా....
హే ఈస్ గాన్ బి ఎ గూగుల్ స్టార్,
ఈ హీస్ గాన్ బి ఎ గ్లోబుల్ స్టార్
విగో విగో విగో విగస్టార్
వీడీ బలుపే వీడికి బూస్టర్... బూస్టర్.. బూస్టర్..
॥హే ఈస్ ద మిస్టర్ తీస్‌మార్‌ఖాన్ రచ్చ..॥
వీలకొట్టి డోలకొట్టి దప్పకొట్టి దంచికొట్టి రచ్చా (5)
గోలపెట్టి, లొల్లిపెట్టి, కేకపెట్టి కూతపెట్టి రచ్చా..
రచ్చా.. (5)

చరణం -4
హాయ్ లవ్ సే మేరి జానా
ఆటేదో ఎయ్ దనా దనా
సి రచ్చా... హే ఈస్ ఏ సెక్సీ స్టార్
దేకో సే హనా హనా
టు వైగో హే దిక్ దరా..
సి రచ్చ టుద హ్యాట్సాఫ్ స్టార్..

చరణం -5
గెలుపే నరనరాల్లో రాసా
గెలుపే నవ నాడుల్లో బాషా
గెలుపే నా రక్తంలో తోసా... రచ్చ(4)
గెలుపే నా మాటల్లో యాస
గెలుపే నాపాటల్లో భాష
గెలుపే నా ప్రపంచ దిశ .. రచ్చ (4)
హే జీవమే మా నాన్న ఇచ్చాడు
జీవితం అది మీరిచ్చారు
గెలవడం తను నాకే నేర్పాడూ.. డూ... డూ..
వీడు మాటలోన లేదు లేదు మచ్చ ..
వీడు ముందు ఇంకా ఎవ్వడైనా బచ్చ..
వీడు తలుచుకుంటే ఎక్కడైనా రచ్చా (5) ...
హే ఈస్ గాన్ బి ఎ స్టన్నింగ్ స్టార్..
హే ఈస్ గాన్ బి ఎ స్పిన్నింగ్ స్టార్..
ఓన్లీ ఒన్ విన్నింగ్ స్టార్...
యువతి యువకుల యదలో పోస్టర్...
॥హే ఈస్ ద మిస్టర్ తీస్‌మార్‌ఖాన్ రచ్చ..॥

# బెల్లంకొండ తనయుడు కథానాయకుడిగా...!



తనను దర్శకుడిగా పరిచయం చేసిన బెల్లంకొండ సురేష్ కోసం ఆయన తనయుడు సాయిని హీరోగా పరిచయం చేస్తూ ఓ చిత్రాన్ని రూపొందించేందుకు సంచలన దర్శకులు వి.వి. వినాయక్ సన్నాహాలు చేస్తున్నారు. హీరోగా రాణించేందుకు అవసరమైన అని విద్యల్లో, విభాగాల్లో పూర్తి స్థాయిలో శిక్షణ పొందుతున్న తన తనయుడు సాయిని పరిచయం చిత్రాన్ని బెల్లంకొండ సురేష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో నిర్మించేందుకు సంకల్పిస్తున్నారు. మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్‌తేజ్‌తో రూపొందుతున్న చిత్రం అనంతరం వినాయక్ దర్శకత్వం వహించే చిత్రం ఇదే కానుందని ఫిలింనగర్ వర్గాల సమాచారం!

# మేం వయసుకు వచ్చాం పాటలు madhura audio ద్వారా

తనీష్, నీతి టేలర్ (పరిచయం)జంటగా నక్కిన త్రినాధరావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రేమకథా చిత్రం 'మేం వయసుకు వచ్చాం'. లక్ష్మణ్ సినీవిజన్ సమర్పణలో లక్కీమీడియా పతాకంపై బెక్కం వేణుగోపాల్, లక్ష్మణ్ కేదారి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఒక్క పాట మినహా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. త్వరలో ప్రముఖ ఆడియో సంస్థ 'మధుర' ద్వారా పాటలు విడుదల కానున్న ఈ సినిమాకి డిజిక్వెస్ట్ బసిరెడ్డి, గంటా నాగేశ్వరరావు కో ప్రొడ్యూసర్స్. కాగా తార మాస్టర్ నేతృత్వంలో హీరో హీరోయిన్లపై గోల్కొండ టూంబ్స్‌లో పాట చిత్రీకరణ జరుపుకుంటున్న సందర్భంగా లొకేషన్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. 'ప్రేమికుల రోజు' సందర్భాన్ని పురస్కరించుకుని వాలంటైన్స్ డే కేక్‌ను చిత్ర యూనిట్ సభ్యులు కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో హీరో తనీష్, హీరోయిన్ నీతిటేలర్, దర్శకుడు నక్కిన త్రినాధరావు, బెక్కం వేణుగోపాల్, లక్ష్మణ్ కేదారి, డిజిక్వెస్ట్ బసిరెడ్డి, తార మాస్టర్, శేఖర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు నక్కిన త్రినాధరావు మాట్లాడుతూ... 'ఒక్క పాట మినహా షూటింగ్ పూర్తయిన మా చిత్రం ఒక ప్రేమకావ్యంలా తీర్చిదిద్దుతున్నాము. ప్రేమికుల రోజును ఎలా జరుపుకుంటారో ఈ సినిమా విడుదలయ్యాక 365 రోజులు జరుపుకుంటారు. సున్నితమైన ఈ ప్రేమకథకు శేఖర్ చంద్ర ఫెంటాస్టిక్ ట్యూన్స్ ఇచ్చాడు. స్వర్ణ మాస్టర్ ఆధ్వర్యంలో తనీష్, నీతిటేలర్‌పై సాంగ్ చిత్రీకరణ జరుపుకుంటుంది. ప్రస్తు తం రీ రికార్డింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం మా అందరికీ మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాం' అన్నారు.



హీరోయిన్ నీతిటేలర్ మాట్లాడుతూ... 'తెలుగు భాష నాకు తెలియకపోయినా కథలోని సన్నివేశాలు నన్ను బాగా హత్తుకున్నాయి. ఈ పాటలను నా స్నేహితులు ముంబైలో విని అద్భుతంగా వున్నాయని మెచ్చుకున్నారు' అన్నారు. మాటల రచయిత నివాస్ మాట్లాడుతూ... 'ప్రేమ ఎంత స్వచ్ఛంగా ఉంటుందో సినిమా కూడా అంత స్వచ్ఛంగా ఉంటుంది' అన్నారు. హీరో తనీష్ మాట్లాడుతూ... 'ముందుగా ప్రేమికుల రోజు శుభాకాంక్షలు. ఈ కథ విషయానికి వస్తే నిజ జీవితంలో మన స్నేహితులకు, శ్రేయోభిలాషులకు ఎదురైన ఎన్నో సన్నివేశాలు ఇందులో కనిపిస్తాయి. కానీ చాలా కొత్తగా, ట్రెండీగా వుంటాయి. ప్రతి ఒక్కరికీ ఈచిత్రం కనెక్ట్ అవుతుంది. ఇక పాటల విషయానికి వస్తే నా బెస్ట్ ఆడియోలో నెం.1గా వున్న 'నచ్చావులే' కంటే ఐదు రెట్లు బెటర్‌గా శేఖర్‌చంద్ర పాటలనిచ్చారు. 'వెళ్ళిపోకే' నాకు బాగా నచ్చిన పాట' అన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ... 'ఒక్క పాట తప్ప చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఫస్టాఫ్ చూశాను. దర్శకుడు త్రినాధరావును మేము ఎన్నుకున్నందుకు సంతోష పడుతున్నాను. చాలా ఫ్రెష్‌గా, కలర్‌ఫుల్‌గా, కొత్తగా తెరకెక్కించాడు. ఇందులోని ఆరు పాటలు అద్భుతంగా వుంటాయి. శివరాత్రి కానుకగా 20 నుండి 23 లోగా ఆడియోని విడుదలచేసి మార్చి 2వ వారంలో సినిమాని విడుదల చేస్తాము' అన్నారు. బసిరెడ్డి మాట్లాడుతూ... 'సినిమా చాలా బాగా వచ్చింది. అందుకే ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సిజి వర్క్‌లో కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరిచి చేస్తున్నాము' అన్నారు.

తనీష్, నీతిటేలర్, మదాలస శర్మ, భాగ్యరాజా, రమాప్రభ, సూర్య, విశ్వనాథ్ కాశీ, సన, రక్ష, అనితానాథ్, స్నిగ్ధ, పూనమ్‌శర్మ, తాగుబోతు రమేష్, ధనరాజ్,చంద్ర, రంజిత్, కార్తికేయ, భాషా, సాయి, హరికృష్ణ, మోహన్, శ్రావణ్‌కుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు: నివాస్, రచన సహకారం: సాయికృష్ణ, స్క్రిప్ట్ కో ఆర్డినేటర్: ఉదయ్ భాగవతుల, సినిమాటోగ్రఫి: సాయిశ్రీరామ్, సంగీతం: శేఖర్ చంద్ర, కొరియోగ్రఫి: స్వర్ణ, ఎగ్జిక్యూటివ్‌ప్రొడ్యూసర్: హరిత మేడిశెట్టి, సహ నిర్మాతలు: బసిరెడ్డి, గంటానాగేశ్వరరావు, నిర్మాతలు: బెక్కం వేణుగోపాల్, లక్ష్మణ్ కేదారి, కథ - స్క్రీన్‌ప్లే - దర్శకత్వం: త్రినాధరావు నక్కిన.


Printed, Published and owned by KOMALA KEERTHI.
Printed at KALAJYOTHI PROCESS LTD., 1-1-60/5, R.T.C. 'X' Roads, Musheerabad, Hyd-20.
Published at Madhura Media Solutions, D.No. 10-2-289/120/22, 331/2RT, P.S.Nagar, Vijaya Nagar Colony, Hyderabad - 57. Ph: 040- 64526554. Editor : Komala Keerthi.

AndhraEbooks.com



AndhraEbooks.com



# టర్కీలో మంచు తుఫాన్‌ను సైతం తట్టుకొని పాటల చిత్రీకరణ పూర్తి చేసుకొచ్చిన లవ్ లీ టీమ్

లవ్ లీ రాక్‌స్టార్ ఆది, శాన్వి (పరిచయం) జంటగా ప్రముఖ మహిళా దర్శకురాలు బి.జయ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న బ్యూటిఫుల్ లవ్‌స్టోరి 'లవ్‌లీ'. ఆర్.ఆర్. మూవీమేకర్స్ సమర్పణలో ఆర్.జె.సినిమా పతాకంపై ప్రముఖ పాత్రికేయుడు బి.ఎ.రాజు నిర్మిస్తున్నారు. అనూప్‌రూబెన్స్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. కాగా రెండు పాటల చిత్రీకరణ కొరకు మంచు రాజ్యమైన టర్కీలోని కపడోనియా, దెర్బిట్ వేలి, సైడ్‌పిల్లర్స్, బీచ్, కెన్సన్ ఫారెస్ట్, ఏస్‌వెండాన్, ఆర్కియాలాజికల్‌సైట్, బెల్లాక్, కాజిజే, ఓరిన్‌ఎర్స్, పెర్క్ ఆర్కియాలాజికల్ మ్యూజియం, కెంటెర్బి, యల్లిమినారె, యడిలేమేజ్, అంటారియా స్క్వేర్, పాముక్కలై, హీరోపాలిన్ మ్యూజియం, ఇజ్మీర్, నాక్, సాలాజాక్, బాసఫోరస్, బలాట్, ఇస్తాన్‌బుల్ తదితర అందమైన లోకేషన్లలో మంచు తుఫాన్‌ని సైతం లెక్కచేయకుండా బాబా భాస్కర్ మాస్టర్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా పాటల చిత్రీకరణ పూర్తి చేసుకుని భారతదేశం తిరిగి వచ్చిన సందర్భంగా ప్రేమికులరోజును పురస్కరించుకుని పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హీరో ఆది, నిర్మాతలు బి.ఎ.రాజు, కె.అచ్చిరెడ్డి, దర్శకురాలు బి.జయ, కెమెరామేన్ అరుణ్‌కుమార్, కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్ మాస్టర్ పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా నిర్మాత బి.ఎ.రాజు మాట్లాడుతూ** - "ముందుగా ప్రేమికుల రోజు శుభాకాంక్షలు. ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి, ఎంతో ఖర్చు పెట్టి 2 పాటలను గ్రాండ్‌గా చిత్రీకరించాము. టర్కీలో చిత్రీకరించిన ఈ ఆల్బమ్‌లోని 2 పాటలు విజువల్ పరంగా అద్భుతంగా వచ్చాయి. మిగతా పాటలు కూడా చాలా బాగా వచ్చాయి. అతి త్వరలో ఆడియోను విడుదల చేయనున్నాము" అన్నారు.

**కె.అచ్చిరెడ్డి మాట్లాడుతూ** - "ప్రేమను ప్రధానాంశంగా తీసుకుని రూపొందిస్తున్న కుటుంబకథాచిత్రం 'లవ్‌లీ'. మహిళా దర్శకులు అరుదుగా వున్న మన పరిశ్రమలో 'జయ'గారు ఒకరు. ఆమె ఈ ప్రేమకావ్యాన్ని చాలా చక్కగా తెరకెక్కిస్తున్నారు. సంగీతం పరంగా 'ప్రేమకావాలి' కంటే పదిరెట్లు బెటర్‌గా ఉండే ఈ పాటలు విజువల్‌గా కూడా గ్రాండ్‌గా ఉంటాయి. రెండు పాటల కొరకు టర్కీ వెళ్లిన 'లవ్‌లీ' టీమ్ అక్కడికెళ్లాక మంచు తుఫాన్‌లో చిక్కుకున్నారని తెలిసి చాలా భయపడ్డాము. దేవుడి దయవల్ల ఎటువంటి ప్రమాదానికి లోను కాకుండా దిగ్విజయంగా పూర్తి చేసుకుని వచ్చారు. ఇక 'ఆది' ప్రేమకావాలి తర్వాత చేస్తున్న చిత్రమిది. అనుభవం గల బి.ఎ.రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండడం చిత్రానికి ఎంతో ఉపయోగం" అన్నారు.

**హీరో ఆది మాట్లాడుతూ** - "ముందుగా ప్రేమికులందరికీ "ప్రేమికులరోజు" శుభాకాంక్షలు. నాకు ఈ అవకాశం ఇచ్చిన ఆర్.ఆర్.మూవీ మేకర్స్, జయగారికి, రాజుగారికి కృతజ్ఞతలు. ఇక రెండు పాటల చిత్రీకరణకొరకు 'టర్కీ'కి వెళ్లిన మాకు 33 ఏళ్ల తర్వాత



AndhraEbooks.com



అంత భారీ మంచు తుఫాను మాకు స్వాగతం పలికింది. మైనెస్ 14 డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయి చాలా మంది చనిపోయారు. ఎటూ పాలుపోని స్థితిలో వున్న మాకు ఇండియానుండి అభిమానులు శ్రేయోభిలాషులు మాకు ధైర్యాన్ని చెప్పి అంతా మంచే జరగాలని కోరుకున్నారు. ఎట్టకేలకు బాబా భాస్కర్ మాస్టర్ ఆధ్వర్యంలో విజయవంతంగా పాటలు పూర్తి చేసుకుని వచ్చాము. నాకు అత్యంత సన్నిహితుడైన అనూప్ రూబెన్స్ 'ప్రేమకావాలి' కన్నా ఫెంటాస్టిక్ ఆడియోనిచ్చాడు" అన్నారు.

**కెమెరామెన్ మురళీ మాట్లాడుతూ -** "యూరప్‌లోని 'టర్కీ'లో మంచు తుఫాన్‌లో పాటలు చిత్రీకరించడం గొప్ప అనుభూతినిచ్చింది. ఇదొక 'అడ్వెంచర్' అయ్యింది మా టీమ్‌కు. పాటలు చాలా బాగున్నాయి" అన్నారు.

**కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్ మాట్లాడుతూ-** "ముందు 'టర్కీ'లో పాటలు చేయడానికి నన్ను ఎన్నుకున్న జయ మేడమ్ గారికి కృతజ్ఞతలు. గతంలో నేను టర్కీ వెళ్లాను కాని, ఈ ట్రిప్ మాత్రం మరచిపోలేని ట్రిప్ అయింది. మంచు తుఫాన్‌లో మేమంతా స్వెట్టర్స్‌తో కప్పుకుంటే హీరో ఆది, శాన్వి మాత్రం స్వెట్టర్స్ లేకుండా ఆ మంచులో ఎంతో కష్టపడి చేశారు" అన్నారు.

**దర్శకురాలు బి.జయ మాట్లాడుతూ -** "'లవ్‌లీ' కథకు అణుగుణంగా మంచులో పాటలు చిత్రీకరించాలనుకున్నాక 'టర్కీ'ని ఎన్నుకోవడం జరిగింది. తీరా టర్కీకి వెళ్లాక మంచు తుఫాను రూపంలో ప్రమాదంలో ఇరుక్కోవడం జరిగింది. ఆ సమయంలో మాకు తెలియ కుండానే ముక్కుల్లోంచి రక్తమొచ్చేది. అయినా ఎంతో శ్రమకోర్చి ఆది, శాన్వి మంచును సైతం లెక్క చేయకుండా కష్టపడ్డారు. 33 ఏళ్ల తర్వాత టర్కీని కుది పేసిన ఈ మంచు తుఫాన్ మాకు చివరకు సహ కరించిందనే చెప్పుకోవాలి. ఒక పాటైతే స్విట్జర్లాండ్‌లో చేసిన అనుభూతి కలుగుతుంది. ఇక బాబా భాస్కర్ మాస్టరైతే ఫారిన్‌లో న్యాయం చేయగలదని ఎన్ను కున్నాము. అనుకున్న విధంగానే అద్భుతంగా చేశారు. కెమెరామేన్ మురళి మాకన్నా చాలా ఎక్కువ కష్టపడ్డారు. ఇండియా తిరిగి వస్తామో లేదో అని అనుకున్న మేము ఇప్పుడు రెండు అందమైన పాటలను మంచులో ఆవిష్కరిం చుకుని తిరిగి వచ్చినందుకు గర్వపడుతున్నాము. అద్భుతమైన ట్యూన్స్‌నిచ్చిన అనూప్‌కి కృతజ్ఞతలు" అన్నారు.

'లవ్‌లీ రాక్‌స్టార్' ఆది, శాన్వి, నటకిరిటి డా॥ రాజేంద్ర ప్రసాద్, 'వెన్నల' కిషోర్, 'ఎల్‌బిడబ్ల్యూ' చిన్మయి, అంచల్, హర్షవర్ధన్, సత్యకృష్ణన్, రాహుల్ దేవ్, డా॥ పరుచూరి గోపాలకృష్ణ, ఆహుతి ప్రసాద్, తనికెళ్ల భరణి, వినయప్రసాద్, కాశీ విశ్వనాథ్, దువ్వాసి మోహన్, ప్రభాకర్, ధనరాజ్, ఏవీఎస్ శ్రీనివాస్, నర్సింగ్ యాదవ్, మాస్టర్‌ప్రేమ్, బేబీ తనిష్క ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అనూప్ రూబెన్స్, ఫొటోగ్రఫీ: ఎస్.అరుణ్‌కుమార్, డైలాగ్స్ అండ్ స్క్రిప్ట్ కో- ఆర్డినేషన్ : శ్యామ్, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, డాన్స్: బాబా భాస్కర్, ప్రేమ్‌రక్షిత్, సబీనా ఖాన్, విద్యాసాగర్, జయ. బి, పాటలు: అనంతశ్రీరామ్, రామజోగయ్యశాస్త్రి, కందికొండ, సిరాశ్రీ, ఆర్ట్: మురళి కొండేటి, కాస్ట్యూమ్స్: నరసింహారావు, మేకప్ : రామకృష్ణ, స్టిల్స్:రాజా, విజువల్ ఎఫెక్ట్స్: ప్రైమ్ ఫోకస్, పబ్లిసిటీ డిజైన్స్: కిరణ్ పోస్టర్ యాడ్స్, ప్రొడక్షన్ కంట్రోలర్ : రొంపలి మురళీకృష్ణ పట్నాయక్, లైన్‌ప్రొడ్యూసర్: బి.శివకుమార్, నిర్మాత: బి.ఎ.రాజు, కథ-స్క్రీన్‌ప్లే- దర్శకత్వం: జయ బి.

- నాగేష్ పెట్లు
ఫోటోలు- ఆర్.కె.చౌదరి





AndhraEbooks.com

AndhraEbooks.com



## 2012

**MARCH**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | | | 01 | 02 | 03 |
| 04 | 05 | 06 | 07 | 08 | 09 | 10 |
| 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
| 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |

**APRIL**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| 01 | 02 | 03 | 04 | 05 | 06 | 07 |
| 08 | 09 | 10 | 11 | 12 | 13 | 14 |
| 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 |
| 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| 29 | 30 | | | | | |

**MAY**

| S | M | T | W | T | F | S |
|---|---|---|---|---|---|---|
| | | 01 | 02 | 03 | 04 | 05 |
| 06 | 07 | 08 | 09 | 10 | 11 | 12 |
| 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 27 | 28 | 29 | 30 | 31 | | |

AndhraEbooks.com

Gmail - Inbox (11) Facebook Sign in to Twitter

https://mail.google.com

Gmail

Mail

COMPOSE

Inbox (129)
Starred
Important
Chats
Sent Mail
Drafts (2)
All Mail
Spam (2)

# బిజినెస్‌మేన్

## 'బిజినెస్‌మేన్' చిత్రం రికార్డుల
## (ఎం.బి.ఎ స్టూడెంట్స్) నుంచి
## 'బిజినెస్‌మేన్' టార్గెట్ 100%



సూపర్‌స్టార్ మహేష్‌తో డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఆర్.ఆర్. మూవీ మేకర్స్ సమర్పణలో డా. వెంకట్ నిర్మించిన 'బిజినెస్‌మేన్' సంక్రాంతికి విడుదలై కలెక్షన్స్‌లో సరికొత్త రికార్డులు సృష్టించిన విషయం అందరికీ తెల్సిందే. ఈ సినిమాలో హీరో మహేష్ పోషించిన సూర్య పాత్ర తమకు ఎంతో నచ్చిందని.. ఈ క్యారెక్టర్ ద్వారా ఎన్నో విషయాల్ని పూరి జగన్నాథ్ ఎంతో ఇన్‌స్పైరింగ్‌గా చెప్పాడని ఎంతోమంది ఎంబిఎ స్టూడెంట్స్ పూరి జగన్నాథ్‌ని అభినందిస్తూ ఇ-మెయిల్స్ పంపించారు. 'బిజినెస్‌మేన్' కమర్షియల్‌గా బిగ్గెస్ట్ హిట్ అవడమే కాక ఇంత గొప్ప ఎప్రిషియేషన్ రావడం చాలా ఆనందాన్ని, సంతృప్తిని కలిగించిందని దర్శకుడు పూరి జగన్నాథ్ అన్నారు. 'బిజినెస్‌మేన్' చిత్రాన్ని చూసి ఇన్‌స్పైర్ అయిన ఇద్దరు ఎంబిఎ స్టూడెంట్స్ పంపిన ఎనాలిసిస్‌ను యథాతథంగా ఇక్కడ ప్రచురిస్తున్నాం.

Hello Jaganji,

Thanks for BM and luved to watch many times. Given below my thoughts on BM film

**Management Lessons from the Superstar Film - Business man**

Many films come and go and few remain unique in the history with some purpose – **Business man** falls into the **unique** category of films. Businessman has given strong message to youth and touched up on humanitarians through simple, lively activities many exposes in our day to day lives.

**Business man** film that touches upon the **Management principles**

**Creativity:** The critical success factor for any business is to be creative and unique in your way – later others follow. Director Puri narrated the story and screenplay different to routine filmy styles – hero introduction, songs sequence – timing etc. Hero starts getting the bugs from traffic scene, establishes connection with policeman, routes to get connect with a leader, wins the confidence of that leader, grows from a local area to city level and later to National level. Every frame presented in a new look and to ensure you are successful with an idea need to have right resource and there comes **Superstar Mahesh** selection for the film.

**Creativity** refers to the phenomenon whereby a person creates something new (a product, a solution, a work of art, a novel, a joke, etc.) that has some kind of value- this clearly reflects in Alex Osborn creativity thinking books and similar creative work was displayed by the director

**Lateral Thinking:** It is solving problems through indirect and creative approach and the same will be reflected in many works of Edward De BonoThe hero adopts a lateral thinking approach to reach his goal and attack the opponents – starts in Mumbai, expands network and finally attacks National leader. Through out his journey he goes through lateral approach only, even to control the police officer Nazar, he traps heroine (police office daughter) into love – however later he really gives true love to her dear.

**Social Skills:** These skills are critical to be successful in Business and they have been portrayed in the film very well through discussions with Brahmaji. People who are very good in technical skills mostly become good employees i.e. students who scores 90+ and limited their skills to their space, ends up their lives as lecturers, teachers, good engineers etc but never become successful businessmen.

Brahmaji says he is working in a phenoyal company and will look for a job for Mahesh, hero informs him that you leave your job and will give him a job and shows him how to earn money – it reflects the strength of social skills, understanding the society, humans and their strengths, weakness.

McCormack book on what they don't teach you at Harvard Business school focus on the importance of social skills

**Trust :** In any relationship, No trust = no growth, no successIn recent many interviews it was clearly revealed how much Puri <> Mahesh trusted each other and that trust today is creating wonders at Box office. Where ever trust is developed "THE BEST "comes and this can be clearly seen in **Mahesh performance and Puri confidence** in narrating the character.

In the film too the Hero-Mahesh wins the Trust of his friend, gangsters, his colony, local leader (shiaji Shinde), heroine, heroine father – all this happens in chronological order and step by step and wins the Delhi leaders confidence. Through superb, splendid performance the trust that fans have on Maheshbabu doubled, tripled through Businessman

**Confidence:** is must to win. Hero Maheshbabu right from the first scene to end depicts confidence in every word, walk and style either it is with his friends, villains, police officer, lover and politicians. He adopts WIN-WIN strategy and wins the confidence of everyone

**Win Win Scenes –**

*giving double the salary to friend Brahmaji*

AndhraEbooks.com

# లు బద్దలు కొట్టడమే కాకుండా ఎడ్యుకేటెడ్ పీపుల్స్ ఇమెయిల్స్ రూపంలో అభినందనలు రావడం రీచ్ అయ్యింది - డాషింగ్ డైరెక్టర్ పూరిజగన్నాథ్



*Giving policemen Ganesh his share of 5k*
*Giving salaries to local gundas*
*Clearing off the debts of the colony people*
*Cleverly erasing the approver of Shivaji Shindae in jail and it continues.....*

To be successful in careers or business, one need to have self confidence and confident on what he believes and with whom he works

**Glocal:** In the Globalization era the business strategy is think globally and act local ie Glocal. The hero knows his AIM which at National level, however he tactfully starts his act at local level and then move to National level

**Philosophy:** is knowingly understand by few and unknowingly liked by many. In Businessman in a very casual way what director wants to communicate was done beautifully on how humans reacts when they watch Discovery channel – Lion hunting a lady, praying God scenes, eating fish and heroine kazal tempts to sale arts for huge amount and thrills to take car offered by Maheshbabu

Every business and businessman will have their own or trust some philosophy and the same will be reflected in their organization policies and contributions towards society.

**Final Message....**

To have a greater impact to the message this should be voiced through right media and right person, Puri selected Businessman film as his media and Superstar Mahesh babu to voice their thoughts – the greater impact to the message came as Mahesh truly believes and follow these concept in his life too.

Aim High, The Sky is the Limit, Be Focus, having burning desire are many Management thoughts we keep hearing in seminars and personality workshops and all these are clearly reflected in **Business man** film.

Now **Mahesh** is not a name, it is a **Brand** and so the message from his voice is ringing in the minds of youth and storming in the crowds of the public and all "WOODS" For Mahesh and Youth who digest the management principles and follow them " The Sky is the Limit"

Thanking you,
Rama Krishna Rao T.

చూసే కళ్ళుంటే, అర్థం చేసుకునే మనసుంటే నేర్చుకునేందుకు అనేక విషయాలుంటాయి. ఈమధ్యే రిలీజై సంచలనం సృష్టిస్తున్న 'బిజినెస్‌మేన్' సినిమాలో మేనేజ్‌మెంట్‌కు సంబంధించి వ్యక్తిత్వ వికాస శిక్షణకు సంబంధించిన విషయాలు చర్చిద్దాం.

దర్శకుడు పూరి జగన్నాథ్ నిత్యం అనేక పుస్తకాలు చదవడమే కాకుండా అనేక ప్రముఖ వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకాలలో ఉన్న విషయాలను కథానాయకుల వ్యక్తిత్వాన్ని మలచడానికి ఉపయోగిస్తుంటారు. 'బిజినెస్‌మేన్' చిత్రంలో అనేక విషయాలు ఒక మంచి వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకానికి కావలసిన సబ్జెక్ట్, సత్తా, పటుత్వం అన్నీ ఉన్నాయి. ఈమధ్య ఒక పత్రికా సమావేశంలో ఈ సినిమా కథాంశాన్ని ఒక పుస్తకంగా రాస్తానని చెప్పడం చాలా ఆనందించదగ్గ విషయం. ఇవి మీ అందరితో పంచుకుందామనే ఆసక్తే ఈ వ్యాసం రాయడానికి మూల కారణం.

1. ఈ సినిమాలో చాలా ఖచ్చితంగా చెప్పిన విషయం ఏమిటంటే ప్రతి ఒక్క వ్యక్తికి ఒక లక్ష్యం ఉండాలి. నీ లక్ష్యం 10 మైళ్ళు అయితే 11వ మైలుకి గురి పెట్టు అని చాలా స్పష్టంగా చెబుతాడు హీరో. సినిమా ప్రారంభంలో హీరో తాను ముంబాయికి ఎందుకు వచ్చాడో చాలా స్పష్టంగా చెబుతాడు. ఏదో నెమ్మదిగా పని చేసుకోవడానికి రాలేదు. మాఫియా మళ్ళీ పునరజ్జీవింపచేయడమే లక్ష్యం అంటాడు. కాని అంతిమ లక్ష్యం ఏమిటనేది కథా గమనంలో తెలుస్తుంది. నీ లక్ష్యం ఎలా ఉండాలంటే అది వినేవాళ్ళకు ఆశ్చర్యం కలగాలి. నోరు వెళ్ళబెట్టాలి. అబ్దుల్ కలాం అంటారు. లో ఎయిమ్ ఈజ్ ఎ క్రైమ్ అని. క్రైమ్‌కి సంబంధించిన ఎయిమ్ అయినప్పటికీ ఇక్కడ లక్ష్యం చిన్నదా? పెద్దదా? అనేది ముఖ్యం. లక్ష్యం తరచూ ప్రకటించడం వలన దానిని సాధించాలనే కమిట్‌మెంట్ పెరుగుతుంది.

2. లక్ష్యం ఉంటే సరికాదు. దానిని సాధించేందుకు సరిపడా జట్టు ఏర్పాటు చేసుకోవాలి. తన వారందరిలో తనకు ఆ సత్తా ఉందనే విశ్వాసం కలిగించాలి. అందుకే తన లక్ష్యాన్ని ప్రకటించినపుడు నోరు వెళ్ళబెట్టిన బ్రహ్మాజీని చాచి కొడతాడు. నీ వంటే భయం కలుగుతుందిరా అంటే నీకే భయం కలిగించలేకపోతే ముంబాయికి ఎలా భయం కలిగించగలుగుతానని అంటాడు. డోగిరీకి వెళ్ళి అక్కడ క్రిమినల్స్‌ని చితక్కొట్టి తాను అందరినీ నడిపించగల నాయకుడినని అందరికీ పని కల్పిస్తానని ఎటువంటి ఈగోలు లేకుండా తన క్రింద పని చెయ్యమని చెప్పి, ఒక్కొక్కడికి డబ్బు అడ్వాన్స్‌గా ఇచ్చి వారి విశ్వాసం పొందుతాడు. షకీల్‌ని జైల్‌లో చంపించి లాలూ (షాయాజీ షిండే) విశ్వాసం పొందుతాడు. తాను ప్రారంభించే 'బిజినెస్ బ్యాంక్' ప్రారంభోత్సవానికి నాజర్‌ని పిలిచి నీ లాంటి కసి ఉన్నవాడు మా డిపార్ట్‌మెంట్‌లో ఎందుకు లేడని అతని విశ్వాసం పొందుతాడు. నాయకుడికి ఉండవలసిన మొదటి లక్షణం ప్రజల విశ్వాసం, విశ్వసనీయత పొందగలగడం. అది కోల్పోయిన వాళ్ళు తిరిగి పొందడానికి ఎన్ని పాట్లు పడుతుంటారో నిజ జీవితంలో చూస్తున్నాం. పది రోజుల్లో అందరి ఇళ్ళ పట్టాలు ఇప్పిస్తానన్న మాట నిలబెట్టుకోవడం ద్వారా అక్కడ ప్రజల మద్దతు పొందుతాడు. విశ్వసనీయత, నమ్మకం జట్టునుగాని ప్రజలనుగాని నడిపించేందుకు ముఖ్యమైన సాధనాలు.

3. హీరో తన తల్లిదండ్రులను చంపిన ప్రకాష్‌రాజ్ పై పగ సాధించడానికి అమాయకంగా పధ్నాలుగు సంవత్సరాల వయస్సులో బహిరంగంగా చంపడానికి సిద్ధపడి, విఫలమైన తర్వాత తన లక్ష్యాన్ని సాధించడానికి సంబంధించిన దానికి కావలసిన సమాచారం సంపాదిస్తాడు. షకీల్ వలన లాలూకి గల ఇబ్బంది తెలుసుకుంటాడు. తన గురించి నెగిటివ్ సలహా ఇస్తున్న ధర్మవరపు సుబ్రమణ్యం రహస్యాలను చెప్పడం ద్వారా అతని ద్వారానే "వీడికున్న ఇన్ఫర్మేషన్, కాన్ఫిడెన్స్ చూస్తే వీడిని నమ్మొచ్చు" అనిపిస్తాడు. మహారాష్ట్ర బ్యాంక్‌లో ఉన్న పట్టాల గురించి, విలన్ నజీర్‌ని చంపబోతున్న విషయాన్ని, ఇంకా అనేక సందర్భాలలో విషయం ఎప్పటికప్పుడు తెలుసుకునే ఏర్పాట్లతో సిద్ధంగా ఉంటాడు. లక్ష్యాన్ని సాధించాలనుకునే ప్రతీవారు తెలుసుకోవలసినది ఇదే. knowledge is power & knowledge gives you confidence ఎన్నికల్లో పోటీ చేస్తే ఒక్కో సెంటర్‌లో ఎంత ఖర్చవుతుందో తెలుసా? అని ధర్మవరపు సుబ్రహ్మణ్యం ఎగతాళిగా అడిగితే అహ్మదాబాద్ నుండి మొన్న కడప వరకు ఎంత ఖర్చయిందో ప్రస్తుతం ఎంత అవవచ్చునో సమాచారం చెబుతుంటే అంతా నివ్వెరపోతారు మనతో సహా. చేతిలో ఉన్న సమాచారమే ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. ఆఖరికి ప్రకాష్‌రాజ్‌ని ఎలెక్షన్ నుండి అనర్హున్ని చేసే సమాచారం అతనికి అన్ని విధాల ఉపయోగపడుతుంది. So always try acquire information by enhancing your knowledge.

4. హీరో మహేష్‌బాబు ముంబాయికి వచ్చాక తనకు కావలసిన సహాయం ఎప్పటికప్పుడు పొందేందుకు ఒక బఫర్ సెంటర్‌గా షాయాజీషిండేని ఏర్పాటు చేసుకుంటాడు. అతనికున్న సమస్యని తొలగించడం ద్వారా అతని మద్దతు పొందుతాడు. ఎంత కావాలని అడిగితే నీకు డబ్బుకి మర్డర్‌లు చేసేవాడిలా కనబడుతున్నానా అని అతనిని తన అవసరాలు తీరుస్తూ తన లక్ష్యాన్ని సాధించేందుకు లాంగ్ రన్‌లో ఉపయోగపడేందుకు ఉపయోగిస్తాడు. అంతేకాక తన అంతిమ లక్ష్యం ప్రకాష్‌రాజ్ కాబట్టి దానికి ఉపయోగపడే విధంగా ముంబాయిలో తన పట్టుకోసం బలమైన టీమ్ ఏర్పాటు చేసి వారి అవసరాలు ఎప్పటికప్పుడు జీతాలిస్తూ తీరుస్తాడు. Team building and team performing are the important keys in the success of any individual or organization. ప్రజలను ఉపయోగించుకోవడమే తప్ప వారికి తగినంతగా ఉపయోగపడకపోవడమే అనేకమంది నాయకులు అర్థాంతరంగా కనుమరుగవడానికి కారణం. ఇలా కొన్ని వేల మంది తమ ఎనాలసిస్‌ని ఈ చిత్రం చూసి తాము ఇన్‌స్పైర్ అయిన విధానాన్ని పూరి జగన్నాథ్‌కి పంపారు. 'బిజినెస్‌మేన్' సినిమా కమర్షియల్‌గా రికార్డులు బద్దలు కొట్టడమే కాకుండా ఎడ్యుకేటెడ్ పీపుల్ నుండి కూడా అభినందనలు అందుకోవడంతో 'బిజినెస్‌మేన్' టార్గెట్ హండ్రెడ్ పర్సెంట్ రీచ్ అయిందని చెప్పాలి.

AndhraEbooks.com



AndhraEbooks.com



AndhraEbooks.com



AndhraEbooks.com



AndhraEbooks.com






# చిత్రం నాకు చాలా మంచి గుర్తింపునిచ్చింది

**- పూరి తనయుడు ఆకాష్**

పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్, ప్రకాష్‌రాజ్ ప్రధాన పాత్రల్లో ప్రకాష్‌రాజ్ స్వీయ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న చిత్రం 'ధోని'. డ్యూయట్ మూవీస్, ప్రకాష్‌రాజ్ ప్రొడక్షన్ నిర్మించిన ఈ చిత్రం ఇటీవలే తెలుగు, తమిళ భాషల్లో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు కలెక్షన్ల పరంగానూ దూసుకుపోతోందని ఆకాష్ అంటున్నాడు. ఈ చిత్ర విజయాన్ని పురస్కరించుకుని పూరి జగన్నాథ్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆకాష్ మాట్లాడుతూ... 'ధోని'లాంటి గొప్ప చిత్రంలో నటించే అవకాశాన్నిచ్చిన ప్రకాష్‌రాజ్ గారికి ముందుగా కృతజ్ఞతలు. 'ధోని'లో క్రికెట్ అంటే పిచ్చి అయితే నిజ జీవితంలో నాకు క్రికెట్ అసలు రాదు. బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్ అంటే చాలా ఇష్టం. ప్రస్తుతం నేను హైదరాబాద్‌లోని మెరిడియన్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాను. నా స్నేహితులు, క్లాస్‌మేట్స్ సినిమాని చూసి అభినందిస్తున్నారు. తెలుగులోకన్నా తమిళనాడులో గొప్ప విజయాన్ని సాధించింది. అక్కడ 4.7 రేటింగ్ ఇచ్చారు. ప్రకాష్‌రాజ్, ఇళయరాజా గారిలాంటి గొప్పవారితో పనిచేయడం చాలా ఆనందంగా వుంది. నాన్నగారు బ్యాంకాక్‌లో ఉన్నందున ఇంకా సినిమా చూడలేదు. నేను నటించిన అన్ని చిత్రాల్లో నాకు బాగా పేరు తెచ్చిపెట్టిన చిత్రం 'ధోని'. ప్రస్తుతం పవన్‌కళ్యాణ్ గారి 'గబ్బర్‌సింగ్'లో నటిస్తున్నాను. ఈ చిత్రం తర్వాత కొంత గ్యాప్ ఇచ్చి పూర్తిస్థాయి హీరోగా నాన్నగారి దర్శకత్వంలో వస్తాను అంటూ ముగించాడు మాస్టర్ ఆకాష్.

# మహిళా ప్రేక్షకుల మనసులను దోచుకుంటున్న 'వీరంగం'



సుమన్, ఆశిష్ విద్యార్థి శ్యామలాదేవు ప్రధానపాత్రలలో వేముగంటి రూపొందించిన సామాజిక చిత్రం 'వీరంగం' సి.ఎల్.శ్రీనివాస యాదవ్ నిర్మాత, శివానీ ఆర్ట్స్ పతాకంపై నిర్మితమైన ఈ చిత్రం ఇటీవలే నగరంలో కునాస్ గెస్ట్‌హౌస్‌లో చిత్ర యూనిట్ సభ్యులు సక్సెస్ మీట్‌ను జరుపుకున్నారు. ఈ సక్సెస్‌లో శ్యామలాదేవి వేముగంటి, నిర్మాత శ్రీనివాస యాదవ్, నందన్‌రాజ్, నటుడు నవీన్, నైజాం డిస్ట్రిబ్యూటర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు వేముగంటి మాట్లాడుతూ .... మహిళల కోసం తీసిన ఈ చిత్రం ఈ నెల 10న విడుదలై మంచి రెస్పాన్స్ ను రాబట్టుకుంది. నటి శ్యామలాదేవి ప్రతిఘటన, ఒసేయ్‌రాములమ్మలో విజయశాంతి పోషించినటువంటి ఎమోషన్ పాత్రని పోషించి మంచి పేరు తెచ్చుకుంది. నిర్మాత సి.ఎల్. శ్రీనివాసయాదవ్ గారు వెన్నుదన్నుగా నిలిచి మంచి చిత్రాన్ని నిర్మించారు. కేవలం మహిళలే కాకుండా ప్రతి ఒక్కరూ చూసి ఇంకా ఆదరిస్తారని ఆశిస్తున్నాము" అన్నారు.

నిర్మాత సి.ఎల్.శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ ... చిన్న చిత్రమైనా ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. సంగీత పరంగా నందన్‌రాజ్ న్యాయంచేశారు. శ్యామలాదేవి నటనను అందరూ మెచ్చుకుంటున్నారు. ఒక మంచి చిత్రాన్ని మా 'శివఆర్ట్స్' సంస్థలో నిర్మించినందుకు గర్వపడుతున్నాను" అన్నారు.

శ్యామలాదేవి మాట్లాడుతూ... సామాజిక స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఈ చిత్రంలో నాకు సూటబుల్ అయ్యే జాతర పాటను ఇచ్చిన నందన్‌రాజ్‌కి, వేముగంటిగారికి కృతజ్ఞతలు. ఒక ప్రాంతానికి చెందిన సినిమా కాదు ఇది. ప్రతి ఒక్కరూ ఆదరించాలని' అన్నారు. ఇంకా నటుడు నవీన్, నైజాం డిస్ట్రిబ్యూటర్ ప్రసాద్ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.



# వెల్‌కమ్ (ఎవడి టాలెంట్ వాడిది)





శివాజీ-రీతుకౌర్ జంటగా మనోహర్ చిమ్మని దర్శకత్వంలో ఎస్.ఎస్. కృష్ణ, డి.ఆర్.రెడ్డి నిర్మాతలుగా శ్రీలక్ష్మీనరసింహ అంజిత ఫిలింస్-ఆర్.ఆర్ రియల్టర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న పూర్తి స్థాయి వినోదభరిత చిత్రానికి 'వెల్‌కమ్' అనే టైటిల్ నిర్ణయించారు. 'ఎవడి టాలెంట్ వాడిది' ఉపశీర్షిక. ఈ చిత్రం తొలి షెడ్యూల్ గత నెల 20వ తేదీన ప్రారంభమైంది. 18 మంది ప్రముఖ నటీనటులు, హాస్య తారాగణం పాల్గొనగా ఏకధాటిగా జరుపుకున్న షూటింగ్‌తో చిత్రంలోని కీలక సన్నివేశాలతోపాటు 90 శాతం టాకీ పూర్తి చేసుకుంది.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు ఎస్.ఎస్. కృష్ణ-డి.ఆర్.రెడ్డి మాట్లాడుతూ... 'ఆర్ట్ డైరెక్టర్ విజయకృష్ణ నేతృత్వంలో వేసిన దాబా సెట్‌లో 100 మంది జూనియర్ ఆర్టిస్టులు, 20 మంది డాన్సర్లు పాల్గొనగా డాన్స్ మాస్టర్ వెంకట్ సారథ్యంలో విభిన్నమైన స్టైల్‌లో ఒక ఐటం సాంగ్‌ను కూడా చిత్రీకరించాం. ఈ ఐటం సాంగ్‌లో సునైనా గోయల్ నర్తించారు. అలాగే విలేజ్ సెట్‌లో ఫైట్‌మాస్టర్ నందు నేతృత్వంలో భారీ ఫైట్ సన్నివేశాన్ని కూడా పూర్తి చేయడం జరిగింది. హీరో శివాజీ ఈ ఫైట్ సీన్‌ని ఎంతో డైనమిక్‌గా చేశారు' అన్నారు.

చిత్ర దర్శకుడు మనోహర్ చిమ్మని మాట్లాడుతూ... 'మిగిలిన టాకీతోపాటు 4 పాటలను త్వరలో ప్రారంభమయ్యే షెడ్యూల్‌లో చేస్తాము. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. శివాజీ కెరీర్‌లో ఈ చిత్రం ఓ వైవిధ్యభరితమైన చిత్రంగా నిలుస్తుంది. పూర్తిస్థాయి వినోదభరిత చిత్రంగా రూపొందుతున్న 'వెల్‌కమ్' అన్నివర్గాల ప్రేక్షకుల్ని విశేషంగా అలరిస్తుందన్న నమ్మకం మాకు వుంది' అన్నారు.

18 మంది ప్రముఖ నటీనటులు, హాస్య తారాగణంతో నిర్మిస్తున్న ఈ చిత్రంలో 'హంగామా' జ్యోతి, అల్లరి సుభాషిణి, మహేశ్వరి, ఎవిఎస్, 'చిత్రం' శ్రీను, తాగుబోతు రమేష్, ఆర్.కె, ధనరాజ్, పృథ్విరాజ్, లాప్‌టాప్ తడివేలు, టార్జాన్, చరణ్, షాని ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: స్వరాజ్ హెడిడె, కెమెరా: జగదీష్, ఆర్ట్: విజయకృష్ణ, ఫైట్స్: నందు.

సహ నిర్మాతలు: ఆనందరావు-కె.జె. దశరథ్-అమరనాథరెడ్డి, నిర్మాతలు: ఎస్.ఎస్. కృష్ణ-డి.ఆర్. రెడ్డి, రచన- దర్శకత్వం: మనోహర్ చిమ్మని.





AndhraEbooks.com



AndhraEbooks.com



AndhraEbooks.com

LEADERSHIP IN READERSHIP
సినీస్టార్
సకుటుంబ సినిమా వారపత్రిక
PAGES 20 ₹10

అత్యంత పాఠకాదరణ కలిగిన సినిమా వారపత్రిక

మహా శివరాత్రి శుభాకాంక్షలు

స్పైసీ సెంటర్ స్ప్రెడ్





AndhraEbooks.com
a Y.V.S.CHOWDARY Production
యలమంచిలి గీత సమర్పించు
బొమ్మరిల్లు వారి
SENSATIONAL
HIT
Mass Maharaaj
Raviteja
in and as
నిప్పు
గుణశేఖర్
యలమంచిలి యుక్త యలమంచిలి ఏక్తా ఎస్.ఆర్. కిషోర్ ఎస్.ఎస్. కిరణ్ తమన్ ఎస్.ఎస్.
సర్వేష్ మురారి ఆకుల శివ - శ్రీధర్ సీపాన ఆనంద్ సాయి గౌతంరాజు కనల్ కణ్ణన్ యాదగిరి
U/A